క్లుప్తంగా

పెట్రోల్‌లో నీళ్లు



పెట్రోల్ బాటిళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న వినియోగదారులు

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని శ్రీరామ ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ పెట్రోల్ బంక్‌లో నీళ్లు వస్తున్నాయని పలువురు వినియోగదారులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం నీళ్లు కలిసిన పెట్రోల్‌ను బాటిళ్లతో బంకు ఎదుట వినియోగదారులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన జినక ప్రకాష్ అనే వ్యక్తి తన బైక్‌లో ఇదే బంకులో 5లీటర్ల పెట్రోల్ పోయించుకుంటే సుమారు లీటరు నీళ్లు వచ్చాయన్నారు. నిరసన కార్యక్రమంలో పరశురాములు, అభినాయక్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ మూసివేత

అనంతరం వినియోదారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భూక్య నందనాయక్ వచ్చి జిల్లా సేల్స్ అధికారులు వచ్చి విచారణ చేసేంత వరకు బంకును మూసివేయాలని నిర్వాహకులను హెచ్చరించారు.

మాణిక్ రావ్ ఠాక్రేను కలిసిన వెంకట్ నాయక్



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ ఆదివాసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌ను ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియామకం అయిన గుగులోత్ వెంకట్ నాయక్ సోమవారం హైదరాబాదు గాంధీభవన్‌లో కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు.

'మద్యంషాపునకు' మెజార్టీ



గార్ల: ఏజెన్సీ మండలమైన గార్లలో మద్యం షాపు ఏర్పాటు కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు గార్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో మద్యంషాపు కావాలని మెజార్టీ ప్రజలు చేతులెత్తారు. సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అధ్యక్షతన గార్లలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పీసా చట్టం అధ్యక్షుడు గూగులోత్ వెంకన్న, ఠాకూరామ్, ఉపసర్పంచ్ కందునూరి మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐక్యతకు కృషి చేయాలి



కురవి: ఎరుకల జాతి ఐక్యతకు కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. సోమవారం మండల అధ్యక్షురాలిగా పేరం తిరుపతమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. మూలవాసులమైన మనం జాతి ఐక్యత కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, జిల్లా మహిళా కార్యదర్శి కండెల పున్నమ్మ, సంఘాల నాయకులు నిమ్మశెట్టి అంజమ్మ, రాగం లచ్చమ్మ, నిమ్మశెట్టి మహేష్, రామకృష్ణ, మోకరి వెంకన్న పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన అధికారులు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని కేజీబీవీని సోమవారం తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీఓ శేశాద్రి, ఎంఈఓ గుగులోతు రాము, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డిలతో కలిసి సందర్శించి పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో ఒక సైడు ప్రహరీ కూలి వరదనీరు పాఠశాల ఆవరణంలోకి చేరి దుర్గంధమైన వాసన రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతారన్నారు. పాఠశాల ఆవరణంలో కోతుల బెడద అధికంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా చర్య తీసుకుంటామని తెలిపారు. వారితోపాటు కేజీబీవీ ప్రత్యేక అధికారి సుమలత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు: మండలంలోని వెంగంపేట, భూపతిపేట, సీతానగరం గ్రామాలలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పరామర్శించారు. వారి కుటుంబాలకు 25కిలోల బియ్యంతోపాటు రూ. 5వేలు నగదు ఖర్చుల నిమిత్తం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సుజాత, జెడ్పీ కోఆప్షన్ ఖాసీం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశంలో హాలులో దుర్గ పరస్పర సహకార పరపతి మార్కెటింగ్ మండల సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో 15వ సర్వసభ్య సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు చందా కరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి సంఘానికి ఆర్థిక సాయం అందాలన్నారు. నియోజక వర్గంలోని ఆరు మండలాలకు పూర్తి స్థాయిలో మహిళ అభివృద్ధి కోసం రుణాలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మరిపెడ మండలంలోని 44 గ్రామైఖ్య సంఘాలు కలిగి ఉండగా, ఒకటి మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కలిగి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని 1140 స్వయం సహాయక మహిళ పొదుపు సంఘాలు కింద సుమారు 13 వేల మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి రూ.100 కోట్ల స్త్రీనిధి రుణం అందించాలని ఎమ్మెల్యే డీపీఎం శ్రీనివాస్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, మరిపెడ ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ శారద, ఎంపీఎం రాములు, మండల సమాఖ్య సంఘం అధ్యక్షురాడు చందా కరుణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మహబూబాబాద్ రూరల్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. ప్రజావాణి సందర్భంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిపై, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు.

కస్తూర్బాలో వైద్యశిబిరం



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 136 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కరుణాకర్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం వనిత, ఆశాలు అనిత, ఉపేంద్ర, హాస్టల్ స్టాఫ్ నర్స్ వనిత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర: వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు వనాకర్‌రెడ్డి, కృష్ణ, అనిల్, ఏఎన్ఎ, ఆశాలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

ఒకే పరీక్ష సెంటర్ కేటాయించాలి

నెహ్రూసెంటర్: గురుకుల విద్యాలయాల్లో జేఎల్, డీఎల్, టీజీటీ, పీజీటీ ఉద్యోగ నియామకాల్లో పరీక్షల కోసం ఒకే అభ్యర్థికి మూడు, నాలుగు పరీక్ష సెంటర్లను కేటాయించడం అభ్యర్థుల్లో ఆందోళన కలిగించడమేనని పీవైఎల్ జిల్లా కార్యదర్శి భట్టు చైతన్య అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టిపర్పస్ పరీక్ష సెంటర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఏ జిల్లా అభ్యర్థులకు, ఆ జిల్లాలో పరీక్ష కేంద్రం కేటాయించాలన్నారు. గర్భిణీలు, దివ్యాంగులు పరీక్షకు వెళ్లాలంటే ఇబ్బందులు పడతారని తెలిపారు.

బాధితులను ఆదుకోవడంలో విఫలం



మాట్లాడుతున్న రమేష్‌నాయక్

గూడూరు: భారీ వర్షాలకు ముంపునకు గురైన వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. పక్క జిల్లా ములుగులో ఎమ్మెల్యే ధనసరి సీతక్క ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కానీ మానుకోట ఎమ్మెల్యే నాలుగు రోజులుగా ఇంట్లో కూర్చోగా, ఎంపీ, మంత్రి పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వరద బాధితులను గుర్తించి నష్టపోయిన వారికి రూ.10లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, శివరాత్రి సంపత్, సమ్మెట శ్రీనివాస్‌గౌడ్, చంటి స్వామి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు: విద్యార్థుల్లో ప్రాథమిక సామర్థ్యాల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ గుగులోతు రాము ఉపాధ్యాయులకు తెలిపారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ సన్నాహక సమావేశాన్ని డీఆర్పీలతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఈనెల 2నుంచి 8 వరకు సబ్జెక్టుల వారీగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2, 3 తేదీల్లో తెలుగు, 4, 5న గణితం, 7, 8న ఆంగ్లం సబ్జెక్టులపై డీఆర్పీలు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తొలిమెట్టు శిక్షణకు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్పీలు రాజ్‌కుమార్, రాకేష్, మహేందర్, యుగేంధర్, లింగమూర్తి, యాకేందర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా దయన్న



చెక్కులు అందుకున్న వారితో నాయకులు

తొర్రూరు: బీఆర్ఎస్ కార్యకర్తలకు మంత్రి దయన్న ఎల్లవేళలా అండగా ఉంటారని పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏడుగురు లబ్ధిదారులకు రూ.3.46లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇటీవల మరణించిన వెలికట్ట గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త కురవి ఎల్లయ్యకు మంజూరైన రూ.2 లక్షల చెక్కును బాధిత కుటుంబీకులకు నాయకులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, వైస్ ఎంపీపీ ఇట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి, సర్పంచులు మోత్కూరి రవీంద్రాచారి, హపావత్ సురేష్, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్ మహాలక్ష్మి మండల సమాఖ్య భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామ సమాఖ్యల నుంచి హాజరైన వీఓ నాయకురాళ్లు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వర్షాకాలంలో మంచినీళ్లను కాచి చల్లార్చి తాగాలని, మరుగుదొడ్డి సౌకర్యం లేని ఇళ్లలో ఏర్పాటు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం తిలక్, తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో మన్నెగూడెం



మన్నెగూడెం శివారులో నేలకొరిగిన విద్యుత్ స్తంభం



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చిన్నగూడూరు: విద్యుత్ సౌకర్యం లేక మండలంలోని మన్నెగూడెం గ్రామం అంధకారంలో మగ్గుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో విద్యుత్ తీగలు తెగి స్తంభాలు నేలకొరిగాయి. పునరుద్ధరణ పనులు అలస్యమవుతుండడంతో విద్యుత్ లేక నరక యాతన అనుభవిస్తున్నట్లు గ్రామస్తులు వాపోయారు. పునరుద్ధరణ పనులు త్వరగా చేపట్టాలని సోమవారం మండలంలోని మన్నెగూడెంలో గ్రామస్తులు నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి సరిగా విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక ఇంటర్‌నెట్, మొబైల్ సేవలు మూగబోయాయని తెలిపారు. రైతులకు సైతం కరెంట్ లేక వ్యవసాయ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు. గ్రామంలో విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపట్టి కొత్త స్తంభాలను ఏర్పరిచి విద్యుత్ సౌకర్యం సత్వరమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- బాలరక్షక్ భవనం కోఆర్డినేటర్ లక్ష్మి
- అనాథాశ్రమం అనే పేరు పెట్టవద్దు
- విచారణ చేపట్టిన అధికారులు



ఆశాభవన్‌లో విచారణ చేస్తున్న కోఆర్డినేటర్ లక్ష్మి, ఎస్ఐసీ నరేష్

సాక్షి ఎఫెక్ట్..

మహబూబాబాద్: అనాథాశ్రమాలు నిర్వహించే నిర్వాహకులు నిబంధనలకు లోబడి నిర్వహణ చేయాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాలరక్షక్ భవనం కోఆర్డినేటర్‌లక్ష్మి హెచ్చరించారు. 'అనాథాశ్రమాల పేరుతో దందా' అనే శీర్షికన ఈనెల 31న 'సాక్షి'లో కథనం ప్రచురితమైన విషయం విధితియే. కథనంపై ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమాధికారి హైమావతి ఆదేశాలతో బాలరక్షక్ కోఆర్డినేటర్ లక్ష్మి, ఎస్ఐసీ నరేష్ విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆశాభవన్ అనాథాశ్రమంలో విచారణ చేశారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ ప్రకారం దానిలో ఉన్న నిబంధనల ప్రకారమే పిల్లల సంఖ్య, మోనూ పాటించడం ఇతరత్రా చేయాలన్నారు. అనాథాశ్రమం అనే పేరు వాడకూడదని బాలసదనం అని బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. దాతలు ముందుకు వచ్చినప్పుడు అనాథ పిల్లలు అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు చేపడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన మూడు అనాథాశ్రమాలను కూడా తనిఖీ చేసి విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులను అందజేస్తామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయం



విరాళం అందజేస్తున్న నెహ్రూనాయక్

కురవి: డోర్నకల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ వైస్ చైర్మన్, డోర్నకల్ నియోజకవర్గ బాధ్యుడు మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తట్టుపల్లి శివారు తావుర్య తండా, నేరడ శివారు బంగ్యా తండాలో రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నెహ్రూనాయక్ రూ.50వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేదలకు అండగా ఉంటానని తెలిపారు. రాబోయే రోజుల్లో డోర్నకల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల బాధ్యుడు వద్దుల మహేందర్‌రెడ్డి, నాయకులు భూపాల్‌సింగ్, లాలు, వెంకన్న, దేవ్‌సింగ్, జల్‌సింగ్ పాల్గొన్నారు.

లింగన్న ఆశయాలను సాధించాలి



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న మండల వెంకన్న

నెహ్రూసెంటర్: ప్రజల హక్కుల కోసం ఉద్యమిస్తూ హక్కులను సాధించుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పూనెం లింగన్న నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ.. గోదావరిలోయ, ప్రతిఘటన ఉద్యమంలో పేద, పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన లింగన్న ఆదర్శనీయుడని కొనియాడారు. 2019లో రోళ్లగడ్డ వద్ద ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్ చేసిందని ఆరోపించారు. సమావేశంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్యా, ఎస్‌కె బాబన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు. ఆదివాసీ, గిరిజన, పేదల సమస్యలపై పోరాటాలు నిర్వహించిన లింగన్న ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.

బయ్యారం/గార్ల: సమాజంలో పెరిగిపోయిన దోపిడీని అరికట్టేందుకు పోలీస్ తూటాలకు బలైన లింగన్న ఆశయాలను సాధించాల్సిన అవసరం ఉందని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. లింగన్న వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సభలలో మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకన్న, మురళి, వీరన్న, వీరభద్రం, సక్రు, మనోహర్, సర్వయ్య, జగన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

9న బోనాలు

తొర్రూరు: ఈనెల 9న తొర్రూరు పట్టణంలో బోనాల పండుగ నిర్వహించుకోవాలని మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానించారు. బోనాల పండగ నిర్వహణపై సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు. కార్యక్రమంలో కమిషనర్ పుప్పాల సరస్వతి, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోతు శంకర్, భూసాని రాము, కొలుపుల శంకర్, పురోహితులు పాల్గొన్నారు.

పుస్తకాల బహూకరణ

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో గ్రంథాలయానికి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గొర్రె వెంకన్న సోమవారం రూ.3వేల విలువైన పుస్తకాలను బహూకరించాడు. కార్యక్రమంలో హెచ్ఎం కాలేరు యాదగిరి, గోపికృష్ణ, కుమారస్వామి, మల్లారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఆయూష్ కరపత్రాల ఆవిష్కరణ

గంగారం: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ఆయూష్ ఆరోగ్య కరదీపికలను డాక్టర్ సూరయ్య కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాదులపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు మోహన్, హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, ఏఎన్ఎం నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా తలపెట్టిన నిరసన ర్యాలీలో ఘణపురపు అంజయ్య పాల్గొని మాట్లాడారు.

శిథిలమైన ఇళ్లను కూల్చివేయాలి

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో శిథిలమై కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లు, ప్రహరీలను యజమానులు తొలగించుకోవాలని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ రమేష్ కోరారు. మున్సిపాలిటీ కార్యాలయ వీధిలో శిథిలమైన ఇంటిని సోమవారం మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. వర్షాలతో కూలడానికి సిబ్బంగా ఉన్న తొమ్మిది ఇళ్లను గుర్తించి ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఇమాముద్దిన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాశాలలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థి హాజియుద్దిన్‌కు గురుకుల కళాశాల బృందం సోమవారం సన్మానించారు. అనంతర ం టిమ్రీస్ సంస్థ అందించిన రూ.30వేల చెక్కును విద్యార్థికి అందజేశారు.

సన్మానం

గంగారం: మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన కోదండరామ సేవా కమిటీ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సహకారంతో రెండునెలల క్రితం మినీ అంబులెన్స్‌ను అందించారు. అంబులెన్స్ నిర్వహణ కోసం సింజంట ఇండియా ప్రైవేట్ లిమిమెట్ ఎస్‌కే 30 ఎస్ఓ రంజిత్, కుమారెలు రూ.30వేలు వైద్య కమిటీకి అందించారు. అనంతరం వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గొగ్గల సుగుణ లక్ష్మయ్య, ఇర్ప సూరయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి: పేద ప్రజల ఆరోగ్య ప్రదాయనిగా సీఎంఆర్ఎఫ్ పథకం నిలుస్తోందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. సోమవారం నల్లెల్ల, అయ్యగారిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు వెంకటరెడ్డి, వీరమల్లు, లక్ష్మయ్య, రవి, వెంకటయ్య పాల్గొన్నారు.

112 మందికి వైద్య పరీక్షలు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. దంతాలపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారి చందు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వడ్డరీ కాలనీ, ముదిరాజ్ బజారుల్లో దోమల నివారణకు మందును స్ప్రే చేస్తుండగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్ ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. వర్షాల కారణంగా జ్వరాలు ఎక్కడ ఉన్న వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బాలాజీ, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ, శ్రీనువాసు, ఏఎన్ఎంలు ప్రసన్న విజయ, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చిన్నగూడూరు: 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూమిని దళితులమైన తమకే చెందాలని సోమవారం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. భూమిని సర్వే చేయించి నిజనిర్ధారణ అయ్యాక సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సునీత, వెంకటయ్య, ముత్తయ్య, బుచ్చిమల్లు, రాములు, ఇద్దయ్య, వెంకటమ్మ, తదితరులు ఉన్నారు.

తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

గార్ల: భారీ వర్షాలకు వరి నారుమళ్లలో తెగుళ్ల నివారణ కోసం తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి కె.రామారావు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో ఓ రైతు వరిపంటలో ఆయన క్షేత్ర ప్రదర్శన చేసి వరిపంటలో తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

బ్రిడ్జి నిర్మాణం కోసం పరిశీలన

దంతాలపల్లి: మండలం బీరిశెట్టిగూడెం, రేపోని గ్రామాల మధ్య ఎస్సారెస్పీ 60 డీబీఎల్ కాల్వపైన బ్రిడ్జి నిర్మాణం కోసం సోమవారం అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నెహ్రూనాయక్, నాగిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్వులు విరమించుకోవాలి

బయ్యారం/గార్ల: విద్యా సంస్థల్లో ప్రవేశం లేకుండా ప్రభుత్వం అనధికారికంగా ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం విరమించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ సోమవారం తెలిపారు. ఆయా సమావేశంలో పీడీఎస్‌యూ మండల కార్యదర్శి ఎం.మహేష్ నాయకులు గణేష్, ప్రవీణ్, మహేందర్, జైపాల్, కళ్యాణ్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ వర్క్‌షాప్

మహబూబాబాద్ అర్బన్: ఏసీఈఆర్టీ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 10: 45గంటలకు జిల్లాస్థాయి ఆన్‌లైన్ ఇన్‌స్పైర్ వర్క్‌షాప్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేశామని డీఈఓ రామారావు సోమవారం తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉత్సాహవంతులైన సైన్స్, మ్యాథ్స్ టీచర్లు తప్పనిసరిగా జూమ్ సమావేశానికి హాజరుకావాలన్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు 9489598281 నంబర్‌లో సంప్రదించాలన్నారు.